క్లుప్తంగా

24న వెయిట్‌లిఫ్టింగ్ జట్టు ఎంపిక

డోర్నకల్: సీఎం కప్ కోసం ఈనెల 24న డోర్నకల్‌లో వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సెక్రటరీ మండలోజు సుధాకర్ మంగళవారం తెలిపారు. స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో 24న వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ బాలుర, బాలికల జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్, పాస్‌పోర్టు సైజ్‌ఫొటో, 10వ తరగతి మెమోతో రావాలని, పూర్తి వివరాలకు 78428 03586నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

కబడ్డీ పోటీలకు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపికలో మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శివప్రవళిక, దీపిక పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం పూజారి వీరయ్య, పీఈటీ చాంప్లనాయక్ మంగళవారం తెలిపారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌కు..

గార్ల: స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే గణితం సెమినార్‌కు గార్ల మండలం మద్రిగూడెం ప్రభుత్వ గణిత ఉపాధ్యాయుడు పాపావత్ యాదగిరి ఎంపికయ్యాడు. హెచ్‌ఎం శ్రీనివాస్, తోటి ఉపాధ్యాయులు కరుణ, సంధ్య, రజియా, గ్రామస్తులు అభినందించారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ



దంతాలపల్లి: పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మిట్టకొల్ల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. హైదరాబాద్‌లోని హరిహర క్షేత్రంలో ప్రమాణస్వీకారం చేసినట్లు సత్యనారాయణ మంగళవారం తెలిపాడు.

సకాలంలో కొనుగోళ్లు జరపాలి

మహబూబాబాద్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సకాలంలో కొనుగోళ్లు జరపాలని డీఆర్డీఏ సెర్ప్ ఐకేపీ ఏపీఎం తిలక్ అన్నారు. మండలంలోని కంబాలపల్లి, రెడ్యాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏపీఎం తిలక్ సందర్శించారు. చలి తీవ్రత కారణంగా రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలని సూచించారు.

ప్రింటర్ వితరణ



కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన తంగళ్లపల్లి లక్ష్మణాచారి రూ.23వేల విలువైన హెచ్‌పీ లేజర్ మల్టీ ఫంక్షనింగ్ ప్రింటర్‌ను మంగళవారం బహూకరించాడు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



గార్ల: గార్లలోని సీహెచ్‌సీలో వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు సతీష్, హనుమంతరావు, స్టాఫ్ హెడ్‌నర్సులు స్వాతి, మెర్సీ రాణి, స్టాఫ్ నర్సులు ఆశాలత, వినీల, రమాదేవి, సరిత, నాగమణి, స్వరూప, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గార్ల: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన హమాలీ కార్మికుడు ఈర్ల శ్రీను కుటుంబ సభ్యులకు తోటి హమాలీ కార్మికులు కలిసి రూ.16వేలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సత్యవతి, వీరస్వామి, నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్‌కుమార్, సర్వర్ పాల్గొన్నారు.

గూడూరు: ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలకు మంగళవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొమ్మాలునాయక్ ప్రెసిడెంట్ గోపాల్ పాస్టర్‌కు రూ.20వేల ఆర్థికసాయం అందించారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎక్సలెన్స్ అవార్డు

మహబూబాబాద్ అర్బన్: ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుకు జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఎంపికైంది. 2024లో బెస్ట్ స్కూల్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ అవార్డుకు ఎంపిక చేశారు. కాగా ఈ నెల 23న హైదరాబాద్ హైటెక్‌సిటీలోని నోవాటెల్ హోటల్‌లో ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవీ నర్సింహారెడ్డి చేతుల మీదుగా హెచ్‌ఎంను సన్మానించనున్నారు.

ఎండ తగలదు.. ధాన్యం ఆరదు

- డోర్నకల్ వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులు
- పేరుకుపోతున్న ధాన్యం నిల్వలు



ఆరబెట్టిన ధాన్యంపై చెట్ల నీడ

డోర్నకల్: ప్రభుత్వం వరి ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం పోటెత్తుతోంది. డోర్నకల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో దాశరథి ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి వారం రోజులుగా రైతులు భారీగా వరిధాన్యాన్ని తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రం ఆవరణలో స్థలం తక్కువగా ఉండటం, ఆవరణలో చెట్లు ఉండి ఎండ తగలకపోవడంతో వరిధాన్యం ఆరక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సుమారు 15ఎకరాల విస్తీర్ణం కలిగిన వ్యవసాయ మార్కెట్‌లో గతంలో రెండు వ్యవసాయ గోడౌన్లను నిర్మించారు. కొంతకాలం తరువాత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మరో గోడౌన్‌ను నిర్మించారు. గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మార్కెట్ ఆవరణలోని రెండు ప్రాంతాల్లో మొక్కలు నాటగా మొక్కలు చెట్లుగా ఎదిగాయి. తరువాత మాంసం, కూరగాయల మార్కెట్ కోసం నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పనులు మధ్యలో నిలిచాయి. ఇలా మార్కెట్‌లోని 80శాతం స్థలం గోడౌన్లు, చెట్లు, అసంపూర్ణ నిర్మాణాలతో ఆక్రమించగా ఖాళీ స్థలం తగ్గింది. ప్రస్తుతం తక్కువగా ఉన్న స్థలంలో ధాన్యం ఆరబోయగా రోజుల్లో సగం చెట్ల నీడ, మరో సగం గోడౌన్ల నీడతో ధాన్యానికి ఎండ తగలడం లేదు. దీంతో తేమ శాతం రాక ఒక్కో రైతు 15రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. అధికారులు స్పందించి వ్యవసాయ మార్కెట్‌ను రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని, ఇక్కడే అన్నిరకాల ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

పదిహేను రోజుల క్రితం ధాన్యం తెచ్చా..



పదిహేను రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చాను. చల్లని వాతావరణంతోపాటు చెట్లు, గోడౌన్లతో ఆరబెట్టిన ధాన్యానికి ఎండ తగలకపోవడంతో ధాన్యం ఎండక తేమ శాతం రాక కాంటా పెట్టడం లేదు.

– భూక్య హన్మంతు, రైతు చాప్లాతండా

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



డోర్నకల్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

మహబూబాబాద్: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అందుకు సమష్టిగా ఉద్యమించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో పెన్షనర్స్ డే కార్యక్రమంలో టీఎస్‌జీఆర్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్ జీఆర్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వలవోజు సోమయ్య, విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీటీఓ సత్యనారాయణ, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, ఏటీఓ రామకృష్ణ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు అండగా ఉంటాం

డోర్నకల్: పెన్షనర్లకు అన్నివిధాలుగా అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక రైల్వే ఫంక్షన్ హాలులో మంగళవారం రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ ఎస్‌కె రజాక్, సెక్రటరీ ఎల్లేష్, కోశాధికారి ఇబ్రహీం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సర్వయ్య పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కాలేదు

- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



రైతుకు పూలమాల వేస్తున్న రెడ్యానాయక్

కురవి: దళిత పేద రైతు సొసైటీలో తీసుకున్న రుణం రూ.83వేలు ప్రభుత్వం మంజూరు చేయలేదని, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం రూ.2లక్షలు మాఫీ చేసినట్లు చెబుతున్నారని, ఎవరికి మాఫీ కాలేదని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ విమర్శించారు. మండలంలోని తట్టుపల్లికి చెందిన దళిత రైతు రెండు రోజులుగా చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం మూడోరోజుకు చేరుకుంది. రెడ్యానాయక్ దీక్షా శిబిరానికి వచ్చి రైతుకు పూలమాల వేసి దీక్షకు మద్దతు పలికి దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తోటలాలయ్య, పిచ్చిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గుగులోత్ రవినాయక్, బాదావత్ రాజునాయక్, నూతక్కి నర్సింహారావు పాల్గొన్నారు.

శిథిలావస్థ ఆనకట్టను పునరుద్ధరించాలి



ఆనకట్ట వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల రెవెన్యూ పరిధిలోని పాలేరు వాగుపై తెగిపోయి శిథిలావస్థకు చేరిన ఆనకట్టను తక్షణమే పునరుద్ధరించి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం మండల నాయకుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తెగిపోయిన ఆనకట్ట వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోని రైతాంగ సాగునీటి కోసం 1977 ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆకేరు వాగుపై ఆనకట్ట నిర్మించాడన్నారు. మండలంలోని 13గ్రామ పంచాయతీల్లో సుమారు 5వేల ఎకరాల సాగుకు నీటి సౌకర్యం ఉండేదన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆనకట్ట తెగిపోయి చుక్క నీరు లేకుండా లోతట్టు ప్రాంతాలకు వెళ్లిపోయాయన్నారు.

అనుమతి నిరాకరణ అప్రజాస్వామికం



తొర్రూరు: ఆందోళన చేపడుతున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: అరెస్టయిన జీపీ కార్మికులు

- ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి
- జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్

తొర్రూరు/నెల్లికుదురు/కేసముద్రం/పెద్దవంగర/డోర్నకల్/మహబూబాబాద్ రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. రవి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ఆందోళన చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికమన్నారు. జీపీ కార్మికుల అరెస్ట్ సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొద్య బీకు, మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, నాయకులు బుచ్చిలింగం, లింగమూర్తి, బందు రాము, వేణులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

కేసముద్రం: మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఇంటింటి సర్వేను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, నాయకులు పాపారావు, జయరాజ్, సావిత్ర, ఎల్లయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కురవి: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కందికొండ గ్రామంలో ఇంటింటి సర్వే చేశారు. రాములు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కురవి: మండలంలోని నల్లెల్ల గ్రామంలో మొగిలిచర్ల శివారు జగ్యాతండాకు చెందిన లబ్ధిదారుడికి రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్ మంగళవారం అందజేశారు.

పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

మరిపెడ రూరల్: మండలంలోని ఉల్లెపల్లి గ్రామ దళితులకు అప్పటి ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు భరోసా, రైతుబీమా, బ్యాంకు పంట రుణాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అల్వాల వీరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామ దళితుల భూములను సీపీఎం ఆధ్వర్యంలో బాధిత దళిత కుటుంబాలతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య, దళిత రైతులు నవిలే వెంకన్న, రాములు, ఉప్పలయ్య, కంచరపల్లి ఉప్పలయ్య, కలమ్మ, లలిత, మంగమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మరిపెడ రూరల్: మండలంలోని చిల్లంచర్ల జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తగతులను దృష్టిలో పెట్టుకొని సాయంత్రం అల్పాహారం నిమిత్తం అదే గ్రామానికి చెందిన దాత మేకల కృష్ణయ్య రూ.5వేల నగదును విద్యార్థులకు మంగళవారం అందజేశాడు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5వేల విలువైన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను మెటీరియల్‌ను సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయ, ఉపాధ్యాయులు కవిత, యాకయ్య, సుధాకర్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాలి

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కురవి: మండల కేంద్రం శివారులోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశాడు. మంగళవారం పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు గుడిసెవాసులు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అనేక ఏళ్లుగా తెల్లరేషన్‌కార్డులు జారీచేయకుండా నిర్లక్ష్యం వహించందన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సునీల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు తురక రమేశ్, బుర్ర సమ్మయ్య, దూదికట్ల సారయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుల భూములను వెనక్కి ఇవ్వాలి



మహబూబాబాద్: నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



బయ్యారం: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



తొర్రూరు: వినతిపత్రం ఇస్తున్న నాయకులు



కురవి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న రెడ్యానాయక్

లగచర్ల గిరిజన రైతుల భూములు లాక్కోవాలని చూస్తూ, కేసులు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అవలంబిస్తున్న విధానాలపై చర్య తీసుకోవాలని మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం లాక్కున్న గిరిజనుల భూములను వెనక్కి ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్

సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బయ్యారం/కేసముద్రం: ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)ను వ్యతిరేకిస్తూ ఈనెల 22న వరంగల్‌లో నిర్వహించనున్న కదనభేరిసభను జయప్రదం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ నాయకులు శ్రీకాంత్, రవీందర్ పిలుపునిచ్చారు. మంగళవారం సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగముని, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, ఎంఈఓ దేవేంద్రాచారి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దీక్షకు సంఘీభావం

మహబూబాబాద్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆటో డ్రైవర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి డిమాండ్ చేశాడు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఖాదర్, వీరన్న రాజేశ్వరి, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులు కలిసి రూ.10వేల విలువైన స్నాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల శ్రీధర్, అప్పారావు, లక్ష్మయ్య, విజయ్‌రాజ్, దైద వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, బొందిలి వెంకన్న, శ్యామలదేవి పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

తొర్రూరు రూరల్: రబీ సాగులో భాగంగా వరి పంట నారుమడిలో రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి భాస్కర్ కోరారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామశివారులోని నారుమడిని మండల వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు.

జమిలి ఎన్నికల బిల్లు చారిత్రాత్మకం

తొర్రూరు: జమిలీ ఎన్నికల బిల్లు చారిత్రాత్మకమని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపి పార్లమెంట్‌కు పంపడం ఆహ్వానించదగిందన్నారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, రాజేష్, శ్రీనాథ్, శివ పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో ప్రతిభ

పెద్దవంగర: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలను ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు లోకేష్, రవికీర్తన్, వర్షిత్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతులు సాధించినట్లు హెచ్‌ఎం విజయ్‌కుమార్ తెలిపారు.

అంగన్‌వాడీల అభివృద్ధికి చర్యలు

తొర్రూరు: అంగన్‌వాడీల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీడీపీఓ కమలాదేవి అన్నారు. పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ హెల్పర్లకు సన్మాన కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలో చేపట్టారు. కార్యక్రమంలో ఏసీడీపీఓలు ఇందిర, విజయలక్ష్మీ, సూపర్‌వైజర్లు సునీత, మల్లీశ్వరీ, శ్రీదేవి, విజయ, శోభ, గౌసియా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా కార్మిక సంఘాల కేంద్రం రాష్ట్ర నాయకుడు కుమారస్వామి డిమాండ్ చేశాడు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

మరమ్మతులు చేపట్టాలి

నెల్లికుదురు: మండలంలోని మధనతుర్తి గ్రామ పరిధిలోని చెక్ డ్యాం తూము కాల్వకు మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు గుణగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం గ్రామాలల్లో పర్యటించి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, రైతులు జనార్దన్, యాకయ్య, సోమయ్య పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

నర్సింహులపేట: మండల కేంద్రంలో వేంకటేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు జిల్లా పరిశీలకురాలు సమత, ఈఓ వేణుగోపాల్ సమక్షంలో నిర్వహించగా రూ.1,22,331ల ఆదాయం వచ్చింది.

ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

చిన్నగూడూరు: మండలంలోని ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ మహబూబ్‌అలీ పేర్కొన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేయకుండా మండలంలోని ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి జేసీబీలతో కందకాలు తవ్వించారు.

రేషన్ డీలర్ మృతి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అటికె అయిలయ్య (53) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఆయన మృతికి ఉమారాణిశ్రీపతి, రమాదేవిరవీంద్రాచారి, గోవర్ధన్, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు రామచందర్ రావు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొరివి లింగస్వామి, జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలకు 10నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఆశ్రమ పాఠశాలల ఏఎన్‌ఎంలు స్వర్ణ, పార్వతి, సూజాత కోరారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గిరిజన డిప్యూటీ శాఖ అధికారి సైదామాలోత్‌కు మంగళవారం వినతిప్రతం అందజేశారు.

నిబంధనలు సడలించాలి

నెల్లికుదురు/నెహ్రూసెంటర్: విద్యుత్‌శాఖలో 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్‌వర్క్స్ టెండర్ నిబంధనలను సడలించి లోకల్ కాంట్రాక్టర్స్‌కు మాత్రమే ఇవ్వాలని జిల్లా కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బందు సైదులు, ఉపాధ్యక్షుడు బాలాజీ, కార్యదర్శి రాంబాబు, కాంట్రాక్టర్లు నజీర్, విశ్వేశ్వర్‌రావు మంగళవారం తెలిపారు.

క్షుద్రపూజల కలకలం

గార్ల: గార్ల సమీపంలోని చంద్రగిరి క్రాస్‌రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం కొబ్బరికాయలు, నిమ్మకాయలు, పసుపు కుంకుమ, చీర, గుమ్మడికాయ, ఆలుగడ్డలు తదితర వస్తువులు పెట్టి క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మరిపెడ రూరల్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని మరిపెడ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆర్‌ఐ శరత్‌చంద్ర మంగళవారం తెలిపారు.

నర్సింహులపేట: మండలంలోని జయపురం శివారు ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 6ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు మంగళవారం తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో తమ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధమవుతున్న కార్మికులు, విద్యార్థులను అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూనెం ప్రభాకర్, పైండ్ల యాకయ్య మంగళవారం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జీపీ నిర్మాణం చేపట్టొద్దు

చిన్నగూడూరు: పాఠశాల ప్రాంగణంలో జీపీ నిర్మాణం చేపట్టవద్దని గుండంరాజుపల్లి గ్రామస్తులు ఎంఈఓ రవికుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఉన్నత పాఠశాలగా ఏర్పాటు చేస్తే తరగతి గదులకు, క్రీడా ప్రాంగణాలకు స్థలం సరిపోదన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లయ్య, శంకర్, వెంకన్న ఉన్నారు.

భర్తపై చర్యతీసుకోవాలని భార్య ఆందోళన



పిల్లలతో ఆందోళన చేస్తున్న అనూష, కుటుంబ సభ్యులు

పెద్దవంగర: భార్య పిల్లల యోగక్షేమాలను విస్మరించిన తన భర్తపై చర్య తీసుకోవాలని ఓ మహిళ ఆందోళనకు దిగింది. మండలంలోని శంకర్ తండాకు చెందిన గుగులోతు అనూషకు సప్పిడికుంట తండాకు చెందిన బానోతు రాజేష్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరి కాపురం కొంతకాలం సజావుగా సాగింది. వీరికి ఇద్దరు సంతానం. ఈ క్రమంలో భర్త రాజేష్ చెడు వ్యసనాలకు బానిసై మరో మహిళను పెళ్లి చేసుకొని తనను మోగించాడని ఆవేదన వ్యక్తం చేసింది. మోసం చేసి మరో మహిళతో ఉంటున్న భర్తపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమైంది.

రైతాంగ సాయుధ పోరాట వీరుడు



నెహ్రూసెంటర్: దర్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు జాటోత్ దర్యానాయక్ మృతి తీరని లోటని గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో దర్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి మంగళవారం నివాళులర్పించారు.

మహబూబాబాద్ రూరల్: జాటోత్ దర్యానాయక్ మృతిపై సర్పంచుల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్‌నాయక్ మంగళవారం సంతాపం తెలిపారు.